# వేదవాలమీద విదవాయి తైచిన విప్లవం

శరగడం జగన్మోహనరావు

టిప్పుడు వీటిని కొనుక్కుని మరీ పోతారు.

"అయ్యా! శ్రీమాన్ శకున పక్షుల సెటావధానిగారు టైటిల్స్‌లోనే సెన్సార్ కటింగన్నట్లు శుభమాని సినిమా మొద లెట్టబోతుంటే ఇవన్నీ ఏమిటయ్యా?.."

"అది కాదండి. నేను ముందు వెనుక లన్నీ ఆలోచించి. సినిమా రసమంతా తాగి తూగి మరీ వ్రాశానండి!....సరే ఆ తర్వాత సెన్సార్ వాళ్ళెలాగ ఈ చెడ్డ సినిమా అడ్డక తెరకు బలైందని ఓ త్రికోణం (△) గుర్తు. పిల్లలు చూడ కూడదని "(A)" గుర్తొకటి సెన్సార్ సర్టిఫికెట్ మీదుంటాయి....

"ఇదుగో కవి! నేనేం క్రొత్తనిర్మా తను కాదు పరిశ్రమకు. పండిపోయి న్నాను. తర్వాత టైటిల్స్ చూపిస్తారు."

టైటిల్స్ ముందు మన సంస్థ సింబల్ చూపిస్తారు చూశారూ! అక్కడో చిన్న పద్యముంటుంది. అది కూడా నేనే వ్రాశాను."

"దానిని మీరు వేరే వ్రాయనక్కర లేదు. పాత శ్లోకం వుంది గదా?"

"అది అంత బాగోలేదండీ! ఆ శ్లోకం వింటుంటే ప్రేక్షకులకు శోకం వచ్చేలా వుంది. నేను వ్రాశాను. దానినే పెడదాం. సింబల్‌కు తగినట్లుగా న్యూవేవ్‌గా వుం టుంది. సంస్థ చిహ్నంగా ఒక యువ కుడు. ఒక యువతిని రేప్ చేస్తున్నట్లుగా వుంటుంది. అక్కడ పద్యం యిలా వుంటుంది—

"రేపులన్నీ రేప్‌లే
నేటి నిజం యిదేలే—
తెలుసుకోవోయ్ తెలుగువాడా.
కలుసుకోవోయ్ కుటుంబంతో
సతీసమేతంగా హాలువద్ద..."—

ఎలా వుందండీ పద్యం?..."

"పిచ్చెక్కేటట్లుగా వుంది...."

"మొటమొదట ప్రేక్షకులు పద్యం వినడంతోనే ఉత్సాహంతో పిచ్చెక్కి పోతారు. ఆ తర్వాత...."

టైటిల్స్...."

"ఆహాహా.... క్లైమాక్స్‌కింకా టైముందండీ! మన సంస్థ చిహ్నం చూపి, పద్యం పాడిపూజ చేసింతర్వాత అడవిలో హీరో సింహంతో పోరాడుతుంటాడు. చివరకు సింహం హీరోపీక సగం వరకు కొరుకుతుంది. హీరో హీరోయిన్‌ను ముద్దు పెట్టినట్లుగా! కవి హీరో చనిపోడు! మనహీరో తక్కువ తిన్నాడా? అతను సింహం తోకమీద కరుస్తాడు. వెంటనే నిప్పులో పడిన చీమలా సింహం గిలగిలా తన్నుకుని చస్తుంది."

"ఇదేమిటయ్యా కవి! విచిత్రంగా వుంది. సింహం హీరో కంఠాన్ని సగం వరకు కొరికినా చావడూ. హీరోవచ్చి సింహంతోక కొరకగానే చనిపోతుందా? ఇదెక్కడి వింతండీ ...?"

"అవునండి. శివుని ఆజ్ఞ లేనిదే చీమయినా కుట్టదు. సిఫార్సే లేకుంటే చిన్న ఫైల్ అయినా కదలదని.. శివుని ఆజ్ఞ అయింది సింహం చచ్చింది. హీరో బ్రతికాడు. తర్వాత.... హీరో మెడ సగం వరకు కొరకబడి వుంది గదాండీ. హీరో ఒక గుహలోనికి పోయి బూతు తిట్లు తిట్టుకుంటూ తపస్సు చేస్తాడు. దేవత ప్రత్యక్షమై ఆమె తన హస్తాలతో గొంతుమీద మెల్లిగా పామతుంది. అంతే! అతని కంఠం ఆపరేషన్ చేసి కుట్లుకుట్టి సరిచేసినట్లు మామూలుగా అయిపోతుంది...."

"ఇదేమిటయ్యా దేవతలంటున్నావు ఈ కథ జానపదమా? పౌరాణికమా!"

"జానపదమంటే జానపదమూ కాదు. క్లైమాక్స్ వరకే...."

"ఆఁ! తర్వాత....?"


"ఆ తర్వాత హీరోకు నాలుగు సంవత్సరాలు నిండిన శుభసందర్భంలో అడవిలోని జంతువులు అంటే-కోతులు, మనుష్యల్లాంటి చింపాంజీలు సింహాలు. పులులు. మేకలు పుట్టినరోజు జరుపుతూ ఆ జంతువులన్నీ డబుల్ సైడ్ రికార్డంత పాట పాడతాయి. ఉత్సాహంగా...."

"ఏమిటేమిటి? ఇంతకీ హీరోకి నాలుగు సంవత్సరాలా? అయితే సింహంతో పోరాడుతున్నప్పటికి అతని వయస్సెంతంటావు?"

"కేవలం రెండు సంవత్సరాలేనండీ"

"ఇదేమిటయ్యా! ప్రేక్షకులను మరీ వెర్రి వాళ్ళను చేసేస్తున్నావు. జంతువులు పుట్టినరోజు పండుగ చేసి పాటలు పాడటం ఏమిటి? చిత్రంగా వుంది.!"

"చిత్రమేమిటండీ! ఇప్పుడొస్తున్న చిత్రాలలో ఎక్కువ నోరులేని పసివాళ్ళతోనూ, జంతువులతోనూ తీసినవే హాలువద్ద ఘనవిజయాన్ని సాధిస్తున్నాయి. ఇకపోతే నిర్మాతగారూ. అక్కడా జంతువులు చుట్టలు, సిగరెట్లు, బీడీలు కాల్చుతూ ఒకటే పెద్ద పెద్ద ఫ్యాక్టరీ గొట్టాలలో నుంచి వచ్చే పొగల్లా వదులుతూ ఉంటాయి. నాట్యం చేస్తాయి. హీరోకూడా చుట్ట తర్వాత బీడీ, బీడి తర్వాత సిగరెట్టు చొప్పున కాల్చి పొగ వదులుతాడు. ఈ సన్నివేశాన్ని చూసిన ఆపరేటర్ ఆగలేక కేబిన్ రూములో ఒక సిగరెట్టు వెలిగించి, సినిమా కొంతసేపాపి, "హాలులో పొగత్రాగరాదు" అనే స్లయిడుచూపించి




మరల సినిమా కంటిన్యూ చేస్తాడు."

నిర్మాత పి.సి.గారు మరో చుట్ట వెలిగించి గుప్‌చుప్‌గా గుప్....గుప్....మని పొగ వదులుతూ కవిగారు చెప్పే కథ వింటారు.

"... పొగత్రాగే అలవాటున్న ఆడియన్స్ ఆ సన్నివేశాన్ని చూసి ఉండలేక చుట్టలు, సిగరెట్లు తీసి వెలిగిస్తారు హాలులోనే. గేట్ మేన్ వూరుకుంటాడా? అతను హాలులో చుట్ట త్రాగేవారి వద్ద కొచ్చి, అలాంటి వారిని బైటకు ఈడ్చేసి, వాడు గేటువద్దపొగత్రాగుతూ, యింకా ఆడియన్స్‌లో ఎవరయినా పొగ త్రాగుతున్నారేమోనని ఆ చుట్ట వెలుగులో చుట్టనుసి పెరిగే కొద్ది కసిగా చుట్టూచూస్తూ వుంటాడు.

"బాగుంది...."

"ముందు ముందు యింకా బాగుంటుంది. అలా నాలుగేళ్ళ హీరో కొన్నాళ్ళు అడవిలో నూలుపోగు కూడా లేకుండా దిగంబరంగా తిరుగుతు వుంటాడు."

"ఏమిటీ? దిగంబరంగానా? గోచీ కూడా వుండదా?"

"దిగంబరంగా తిరగకపోతే అక్కడేమయినా టెక్స్‌టైల్స్ మిల్స్ వున్నాయటండీ! నాలుగేళ్ళ ఆ కుర్రవాన్ని దిగంబరంగా చూపిస్తే సెన్సార్ వాళ్ళేమయినా చేస్తారని భయమా?"

"అవునవును...."

"అలా అడవిలో తిరుగుతూ తిరుగుతూ హీరో పెద్ద వాడవుతుంటాడు. ఈ లోపున రెండు రీళ్ళయినట్లు గుర్తుగా 2అంకె చూపి, టైటిల్స్ చూపిస్తాం.

టైటిల్స్ అయ్యేసరికి అడవిలో దిగంబరంగా తిరిగిన హీరో ఫుల్‌సూట్‌లో, క్లబ్‌లో నర్తకితో పాటపాడుతూ స్టెప్స్ వేస్తూ వుంటాడు."

"అడవిలోంచి క్లబ్‌లోకెలా వచ్చాడయ్యా. మధ్య ఏం జరిగిందో ప్రేక్షకులకు అర్థం కావద్దా?"

అయ్యో! నిర్మాత నీరసం నిరాడంబరావుగారూ? మీరిలా నీరసం పడకండి. ఆ మధ్యను ఏదో తీసే వుంటారు. సెన్సార్ వాళ్ళే సెన్స్ లేకుండా కట్ చేసేసి వుంటారని ప్రేక్షకులా మాత్రం అర్థం చేసుకోరటండీ?"

"ఆఁ! నెక్స్టు"

"అలా కొన్నాళ్ళు హీరో క్లబ్‌లో పనిచేసి, ప్రాణం విసుగెత్తి, బికారిగా ఎడారిలాంటి ప్రదేశంలో తిరుగుతుంటే అక్కడో అమ్మాయిని, ఒక అబ్బాయి రేప్ చేస్తుంటాడు. ఆ దృశ్యం చూసిన హీరో గారికి హృదయం కరిగి, రక్తం పొంగి, విలన్‌ను చావబాది, చంపేసి, ఇసుకలో కప్పేస్తాడు. ఆ అమ్మాయి కృతజ్ఞతా కళ్ళతో హీరోవైపు సిగ్గుగా చూస్తుంది. ఆ అమ్మాయి అందాన్ని చూపిన హీరోకు ఉద్రేకం హెచ్చి, ఉత్సాహం హెచ్చి ఆ రాత్రి ఆ అమ్మాయిని రేప్ చేస్తాడు!

"హీరో అంటావు? రక్షించినఅమ్మాయిని హీరో రేప్ చేయడమేమిటయ్యా బుద్ధి లేకపోతేనూ?"

"ఏమండి నిర్మాత గారూ! హీరో మాత్రం మనిషి కాదా? రేప్ చేసినంత మాత్రాన చెడ్డవాడయి పోతాడా? ఆ తర్వాత రెండు సెకన్లలో 'శుభం' చూపిస్తారనగా మంచి వాడిగా మారి పోవచ్చును గదా!"

"సరే! చీకట్లో రేప్ చేసి...."


"చీకటంటే దట్టమైన చీకటి. తెర మీదంతా నల్లగా వుంటుంది. వెనుక హీరోయిన్ ఏడ్పులు, అరుపులు, గాజుల గలగలలు, హీరో గారి రక్కులు, ఆయాసం, వెనుక కీచురాళ్ళ ధ్వనులు, కప్పల బెకబెకలు, కుక్కల అరుపులు, తీతువుల కూతలు మాత్రం వినిపిస్తుంటాయి. ఈ లోపున హాలులో కూర్చున్న ఆడియన్స్‌లో అలజడి పెరిగి, ఉద్రేకం హెచ్చి, మూడొచ్చి ఒకటే గోల చేస్తారు. ఆ చూపించేదేదో కొంచెం వెలుతురులో స్పష్టంగాచూపించదన్నట్లుగా అరుపులు, ఈలలు, కుర్చీల్లోంచి లేచి పోవడాలు జరుగుతాయి."

"..............."

"....ఇలా కొంతసేపు రేప్, గుంజులాట జరిగాంతర్వాత చంద్రుడుఆకాశంలో డ్యూటీకి లేటయిన గుమస్తాలా గబగబా మొలిచి వెన్నెల ప్రసాదిస్తాడు. కీచురాళ్ళ అరుపులు, కుక్కల మొరుగులు, కప్పల బెక బెకలు, తీతువుల కూతలు, తగుతాయి. ప్రేక్షకులలో సంతోషం హెచ్చవుతుంది. ఇంకా రేప్ కొనసాగుతూనే వుంటుంది. హీరో వికటాట్టహాసాలు చుట్టుప్రక్కల ప్రతిధ్వనిస్తుంటాయి...."

"అమ్మో! రేప్ సీన్ ఇంతసేపే?"

"ఉండాండి ఇలా మరి కొంతసేపు జరిగింతర్వాతఆకాశంలో మేఘాలుఅలుముకొని మెరుపులు మెరుస్తుంటాయి. ఉరుములు అరుస్తుంటాయి. చంద్రుడు మేఘాల




చాటుకు పోతాడు. ఒకటే ఉరుములు. మెరుపులు. హీరో కరుపులు. హీరోయిన్ అరుపులు. తిట్లు, తర్వాత కుండపోతగా వర్షం. ఆ వర్షంలో రేప్. మనకు కనకవర్షం కురిపించే ఏకైక సీను. ఈ వర్షం సీనేనండి. చిట్ట చివరకు రేప్‌ను దిగ్విజయంగా ముగించి హీరో 'హీరో' అనిపించుకుంటాడు. అప్పుడు ఇంటర్వెల్. బ్రాందీలు త్రాగే వారికి, టీ- కాఫీ సేవించే వారికి, చుట్ట, బీడీ కాల్చే వారికి, కాలకృత్యాలు తీర్చుకొనే వారికి, కసరత్తులు చేసేవారికి ....అందరికీ యిదే విశ్రాంతి సమయం అని చూపిస్తాం....

"మొత్తం మీద మన ఉత్తమ (చెత్త) చిత్రాన్ని అభిమానించి, ఆదరించి, ఆహ్వానించు సినీ రసజ్ఞుల హృదయాలను రసగుల్లాలా పులకరింప జేసి, పలకరింప చేసి, కలవరించేలా చేస్తుందంటావు?"

"ఆహాహా! నిర్మాతగారూ! నా కథ వింటుంటే మీ హృదయంలో బ్లడ్ ప్రెషర్ ఎక్కువై, కవిత్వం వరద నీరు ప్రవేశించిన పిల్ల మురికి కాలువలా పొంగి పొరలి ఉరకలు నురుగులతో పరుగెడుతుంది. మీకేకాదు. ఈ సినిమాను చూసిన ప్రతి ప్రేక్షకుడి మనస్సులో కోటి ఉషస్సులు వెలిగి, వారి ముఖాలలో ముక్కోటి తేజస్సులు ప్రకాశించి, తీసిన వారికి శతకోటి నమస్సులు పెట్టేలా వుంటుందంటే అది 16 M. M ను, 70 M. M. అని అనటమే అవుతుంది"

"సరే! విశ్రాంతి తర్వాత...."

"ఇంటర్వెలయిన వెంటనే రేప్ చేసిన హీరో అలసిపోయి, జుట్టు రేగిపోయి, పాలిపోయి, వాలిపోయి వుంటాడు. అమ్మాయి కూడా నలిగిపోయి, హీరోపై అలిగి కోపంతో కుమిలి కుమిలి విలపిస్తూ వెక్కి వెక్కి ఏడుస్తుంది. అలసిపోయిన హీరో ఓ గంట సేపు మనస్సులో తీవ్రంగా ఆలోచించి చివరకు ఆ అమ్మా

యిని గుళ్లోకి తీసుకుపోయి, మెళ్ళో తాళి కట్టేస్తాడు....."

"అతని దగ్గిర తాళి ఎక్కడిదండీ?"

"అవన్నీ మీరడుగుతున్నారు గాని. ఆడియన్స్ అడగరండీ! తర్వాతే మవుతుంది- తర్వాతే మవుతుందని నూతిలో పామును చూచిన కప్పలా బెకబెక లాడుతూ, బిక్కుబిక్కుమని కిక్కురుమనకుండా చూస్తుంటారు హీరో తాళి కట్టేసరికి తెల్లవారుతుంది. అక్కడ తెల్లవారగానే సంతోషంతో ఒక యుగళ గీతం. ఆ మధ్యాహ్నం ఆనందంతో ఓ డ్యూయెట్, ఆ రాత్రి ఆవేశంతో ఓ ప్రణయగీతం పాడుకుని యిద్దరూ పడుకుంటారు"

"అగాగు, మూడుడ్యూయెట్స్ ఒక్కసారే?"


"ఒక్కసారేనండి! ఆ తర్వాత అంటే ఆ మర్నాడు రాత్రి హీరో హీరోయిన్ కలిసి సర్కస్ చూడడానికి వెళతారు. సర్కసులో ఏనుగులు, కోతులు, ఎలుకలు, పిల్లులు, పులులు, మేకలు, సింహాలు అన్నీ విచిత్ర విన్యాసాలు చేస్తుంటాయి ఒక ఏనుగు మాత్రం బైనాక్లర్స్‌తో ఆడియన్స్ వైపు చుట్టూ చుట్టు కొల్చుకుంటూ చూచి, తొండం చాచి, హీరో తొడను తొండంతో పట్టుకుని, సంతోషంతో ఘీంకరించి కొబ్బరి కాయ కొట్టినట్లు ఏనుగులు తొండంతో పైకి ఎత్తి నేలమీద కొడుతుంటాయి. హీరో తనకుచిన్ననాటి స్నేహితులయిన ఈ నోరులేని క్రూరమృగాలు మరచిపోకుండా వున్నందు కెంతగానో సంతోషిస్తాడు. ఆ జంతువులన్నీ అతనిని తంతుల వారీగా బంతి ఆట ఆడతాయి. చూస్తున్న ఆడియన్సు ఈ ప్రదర్శనకు మంత్ర ముగ్ధులయిపోయి, ఒళ్ళు మరచి ప్రక్క వారి నుత్సాహంతో ముద్దులాడుతుంటారు. సింహాలు కోరలతో హీరో బుగ్గల మీద రక్తాలు కారేల సంతోషంతో కొరుకుతాయి. పులులు గోరుతో ఒళ్ళంతా బరుకుతాయి ..."

"హీరోని చంపేస్తుంటే రింగ్ మాష్టారు, సర్కస్ వాళ్ళు జంతువుల్నేమీ అనరా?"

"సర్కస్ వాళ్ళెందుకడ్డు చెబుతారండి. వినండి. హీరో చనిపోడు. వాటి ప్రేమకు సంతోషపడి, చివరకు ఒక గంట ప్రదర్శనిచ్చి జంతువులకు నమస్కారాలుచేసి, తర్వాత కలుసుకుందామని వాటి చెవుల్లో చెప్పి, హీరోయిన్‌ను తీసుకుని హీరో "హీరో"లా హీరోయిన్‌తో బయటపడతాడు— మనం తీయబోయే సినిమాలో ఈ సన్నివేశాన్ని చూచి "జూ"కు పోయే జనుల్లా జనం తండోపతండాలుగా వస్తారు.— చూడండి— నా మాట నిజం కాకపోతే—"

"ఆ తదుపరి—"

"ఆ తదువరి ఒకరోజున టోడీ గుండెలు గల, దుమ్మల గుండుల్లాంటి పదిమంది దుండగులు హీరో ఇంట్లో లేనప్పుడు. హీరోయిన్ వంట గదిలో వంటరిగా వున్నప్పుడువచ్చి రేప్ చేస్తుంటారు. హీరోయిన్ లొంగదు. వారు ఎంత వొంచినా వంగదు. "Help Help" అని ఇంగ్లీషులోను, "రక్షించండి-రక్షించండి" అని తెలుగులోనూ తెగ అరు




స్తూంటుంది పట్టువదలని విక్రమార్కుల్లా, మూర్ఖులైన దుండగులు రేప్ చేస్తూనే ఉంటారు. హీరోయిన్ అరచిన అరుపులు పదిమైళ్ళ దూరంలో వున్న హీరోకి వినిపిస్తాయి...."

"అదేమిటి! పదిమైళ్ళ దూరంలో వున్న హీరోకెలా వినిపిస్తాయి. మహా అయితే ఎంత గొంతు చించుకుని అరచిన ఫర్లాంగు దూరంకంటె ఎక్కువవినిపించదు కదా?"

"ఎందుకినిపించదండీ; మీరు మరీనూ! అంటే ఏమిటి అంత గట్టిగా అరిచిందని ప్రజలకు అర్థమవవద్దా? వారి ప్రేమ తెలియెద్దా? లేకపోతే స్టీరియో ఫోనిక్స్ సౌండ్‌లో అరిపిస్తాం. అరుపులు విని థియేటర్‌లోవున్న ఆడియన్స్‌కు చెవులు చిల్లులుపడి, కర్ణభేరులు దెబ్బకు పగిలిపోవాలి?"

"సరే—"

"ఆ తరువాత ఆమె అరుపులాలంకించిన హీరో హుటాహుటిని పది మైళ్ళను పది సెకన్లలో పరుగెత్తుకుని వచ్చేస్తాడు —"

"పది సెకండ్లా? పది గంటలా?...."

"పది సెకన్లేనండీ, అతనలా పరుగెత్తుకు రాకపోతే హీరోయిన్ శీలం పోదటండీ. అలావచ్చి హీరో పులిలా కలబడి, దుండగులనుకాళ్ళతో తన్నుతూ, చేతులతో కొడుతుంటే పదిమందీ చిత్తుచిత్తయిపోతారు. కాని వారిలోనూ ఉల్లిపాయలు తిన్న పౌరుషం వుంటుందండోయ్—పదిమందీ ఒక్కసారే బాకులు తీసి హీరో కడుపులోను, గుండెలమీద, వెన్నుపైన, కన్నుపైన, పన్నుపై నకంఠంలోనూ ఎక్కడబడితే అక్కడ ఓపికుండి లెక్కబెడితే వందపోట్లుకు తక్కువ కాకుండాపొడిచిపోతారు హీరోయిన్‌కెవ్వున కేక వేచి ముఖం తిరిగి పడిపోతుంది.

హీరో రక్తం మడుగులో పడివుంటాడు. హృదయ విదారకమైన ఈ సన్నివేశాన్ని చూచిన వారి కళ్ళలో కన్నీరు కాలువలా పారుతుందంటే నమ్మండి"

నిర్మాత సీ.వి. గారు కండువాతో కళ్ళొత్తుకుని "అయితే హీరో చనిపోతాడన్నమాట!—"

"హీరో ఎందుకు చనిపోతాడండీ. పారిపోయిన దుండగులను తోవలో విషసర్పాలు కుట్టివారు చావాలిగాని.... హీరో ఎందుకు చనిపోతాడు. హీరోకు ఆపరేషన్ చేస్తారు డాక్టర్లు"

"చివరకు కథ సుఖాంతం అవుతుందన్నమాట...."

"చాలామంది మీలాగే యిక్కడితో కథ అయిపోతుందేమోననుకుంటారుగాని కాదు. ఇంతలో హీరో హీరోయిన్ల పెళ్ళిరోజు వస్తుంది-పెళ్ళయి సంవత్సరం నిండి. ఇద్దరూ పడక గదిలో పడుకుంటారు. ఈ సమయంలో మంచి రక్తపుష్టిలేకపోయిన ఒక నల్లిని మన కెమేరామేన్ క్లోజప్‌లో చూపిస్తాడు. హీరో హీరోయిన్‌తో చక్కగా సరసల్లాపాలాడుతున్న సమయంలో ఆ "నల్లి" హీరో వెన్నుమీద కుడుతుంది. అంతే- "అః! రామా!" అని అరచి హీరో చనిపోతాడు. హీరోయిన్ విధవవుతుంది. శుభం స్లైడు సంతోషంతో గబగబావచ్చి తెరమీద పడుతుంది. ఆడియన్స్ తీసిన వారిని తిట్టుకుంటూ ఎవరిళ్ళకు వారు చక్కా పోతారు."

"ఏమిటేమిటి? సింహం హీరో కంఠం సగం వరకు కొరికినా చనిపోలేదు. ఏనుగులు సర్కస్‌లో తొండాలతో కొబ్బరికాయను కొట్టినట్లు హీరోని నేలమీద కొట్టినా చనిపోలేదూ? — దుండగులు వందపోట్లు పొడిచినా మరణించలేదూ?! — చివరకు— ఆఫ్టరాల్ నల్లి.... కుడితే చనిపోయాడా? ఏమిటయ్యా ఈ కథ?"

"ఇదీకథేనండీ! అందులోనూ సినిమా కథ అప్పుడు శివుని ఆజ్ఞ అవలేదు — చనిపోలేదు— ఇప్పుడు శివుని ఆజ్ఞ జారీ అయింది. నల్లి కుట్టింది-చనిపోయాడు. హీరోయిన్ విధవయింది—"

"పోనీ! మరీకథకు "వెధవల మీద విధవలు తెచ్చిన విప్లవం" అని పేరు పెట్టావు? మరి వారు తెచ్చిన విప్లవం ఏది? కథకు. పేరుకు సంబంధముందా?"

"అక్కడే వుందండీ కిటుకు. కథకు పేరుకు సంబంధముండకూడదు. అలా వుంటే మనం మునగమోస్తాం. సినిమా పేరును చూసైనా జనం పరుగెత్తుకుంటూ వచ్చేలా వుండాలి. అంతకు మన సినిమా హిట్టయిందనుకోండి. అప్పుడు రెండవ భాగంగా "పెద్దలమీద పిల్లలు ప్రయోగించిన బెత్తం" అనిపేరుపెట్టి "వెధవలు మీద విధవలు తెచ్చిన విప్లవం" ఏమిటో అప్పుడు చూపిస్తాం."

"సరే! ఆలోచించుకుని, ఫోను చేస్తాను—"

"ఫోను చేయడం కాదండీ! ఈకథను నామాటవిని తప్పక చిత్రంగా తీయండి. ప్రేక్షకులకు నచ్చకపోతే పక్కూరిద గొట్టండి— సెలవ్.... ఉంటానండీ—!!"